# కర్నూలు | నంద్యాల వార్త

4 డిసెంబర్ , 2024 బుధవారం పేజీలు 4


## శ్రీశైల దేవస్థానం నూతన ఈఓగా.. శ్రీనివాసరావు

### ప్రభాతవార్త కథనంకు స్పందన

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్03, ప్రభాతవార్త**

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఎంతో ప్రసిద్ధి గాంచిన క్షేత్రం.ఈ క్షేత్రంకు రెగ్యూలర్ కార్యనిర్వహణాదికారిని నియమించడంలో ఏపి ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకోవడంలో అలస్యం కావడంతో శ్రీశైలం మల్లన్న క్షేత్ర ంపై...కూటమి మాటేంటి...?రెగ్యూలర్ ఈఓను నియమించకపోవడంలో అంతర్యం ఏమిటి...!,పూర్తి అదనపు భాధ్యతల అధికారే షురునా...! అన్న కథనం ప్రభాతవార్త ఆదివారంనాడు ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే.ఈ కథనంపై పాఠకుల్లో,అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈ నేపథ్యాంలోనే ఏపి కూటమి ప్రభుత్వం శ్రీశైలదేవస్థానంకు నూతన ఈఓగా యం.శ్రీనివాసరావును నియమిస్తు మంగళవారంనాడు ఉత్తర్వులు జారిచేసింది.ఏపి ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి.నెం:847 జిఓను విడుదల చేయడం జరిగింది.డిప్యూటి కలేక్టర్‌గా ఉన్న యం.శ్రీనివాసరావును శ్రీశైలదేవస్థానంకు ఈఓగా బాధ్యతలను స్వీకరించాలని ఉత్తర్వులు ఇస్తూ డిప్యూటేషన్‌పై ఒక సంవత్సర కాలం శ్రీశైలంలో విధులను నిర్వర్తించే విధంగా ప్రభుత్వం విడుదల చేసిన జిఓలో పేర్కనడం జరిగింది.ఈ యొక్క ఉత్తర్వులను దేవదాయశాఖ ఉన్నాతాధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది.



## శాంతించని వరుణుడు..!

### - కలవరపడుతున్న కర్షకుడు

**అవుకు, డిసెంబర్3, ప్రభాతవార్త:**
ఆరుగాలం రైతు కష్టించి పండించిన పంట చేతికొచ్చే దశలో వరుణుడు ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో రైతు పంట చేతికి వస్తుందో లేదోనని ఆందోళనలో వరి కోతను మొదలు పెట్టాడు. అవుకు మరియు పరిసర ప్రాంతాల్లో రైతులు వ్యవసాయంలో వరికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంట చేతికి వచ్చే సమయానికి ఫెంగల్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలను చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో పంట పొలాల్లోని వరి నేలకొరిగింది. పంట కోసిన రైతులు తుఫాన్ ప్రభావం నుండి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తగిన భద్రత ఏర్పాట్లను చేసుకుంటున్నారు. వర్షాల కారణంగా పంటకు తగిన గిట్టుబాటు ధర వస్తుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా కరుణించేనా అని రైతులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.





- మందుబాబులకు అడ్డాగా.. ప్రభుత్వ భవనాలు
- నిలిచిపోయిన భవనాల నిర్మాణాలు
- బూడిదలో పోసిన పన్నీరులా మారిన నిధులు
- నూతన భవనాలు నిర్మించినా పలితం శూన్యం
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- బిల్లులు రాక సగంలో నిలిచిన భవనాల నిర్మాణాలు
- వైఎస్ఆర్ క్లీనిక్‌లో వైద్యం కరువు..

## ఇదేమి నిర్లక్ష్యంరా..బాబు..!

**అధికార పీఠం ఎక్కడం కోసం వరాల జల్లులు కురిపించడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. ఎన్నికలు ముగిసిన అధికారంలోకి వచ్చిన తరువాత గాలికి వదిలేసి కుంటి సాకులు చెప్పడం నేతలకు పరిపాటిగా మారింది. అధికారం మార్పు జరిగితే గత పాలకులు చేసిన వాటిని గాలికి వదిలేయడం వల్ల కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగంగా మారుతున్నాయి. మంచి పనులు ఎవ్వరు చేసిన ప్రోత్సహిస్తూ ప్రజలకు అవసరమైన పథకాలను రూపకల్పన చేసి అమలు చేసి నేతలు ఆదర్శంగా నిలిచేవారు. నేడు గత పాలకులు చేసిన పనులలో తప్పులు వెతకడమే పనిలో రాజకీయ నాయకులు నిమగ్నమై ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. చివరకు అసంపూర్తిగా మిగిలిన నిర్మాణాలను గాలికి వదిలేసి ప్రజా ధనం దుర్వినియోగానికి కారణంగా మారుతున్నారు.**

**ప్యాపిలి డిసెంబరు3 ప్రభాతవార్త:**
కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనాలను కూడ వినియోగించకుండ నిరూప యోగంగా మారుస్తున్నారు. దీనివల్ల భవనాలు ఉన్నా ప్రయోజనం లేని విధంగా మారిపోతున్నాయి. రాజకీయ స్వార్థంతో ఆలోచించే నేతల వల్ల ప్రజలకు ఉపయోగపడే భవంతులు, భవనాలు నిరూప యోగంగా మారుతున్నాయి. ప్యాపిలి మండలంలోని గ్రామాలలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిరూపయోగంగా మారడంపై ప్రభాతవార్త కథనం. ప్యాపిలి మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో వైకాపా ప్రభుత్వ హయంలో సచివాలయాలు, వైఎస్ఆర్ క్లీనిక్‌లు, రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. కొన్ని గ్రామాలలో భవనాల నిర్మాణాలు పూర్తి కాగా, మరి కొన్ని గ్రామాలలో బిల్లులు రాక భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో నిర్మించిన సచివాలయం, వైఎస్ఆర్ రైతుభరోసా, వైఎస్ఆర్ క్లీనిక్ భవనాలు నిరూపయోగంగా మారి మందుబాబులకు అడ్డాగా మారిపోయాయని ప్రజలు చెపుతున్నారు. బిల్లులు రాక పలు గ్రామాలలో నూతన భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికి నిలిచిపోయిన భవనాల నిర్మాణాల గురించి ఆలోచించడం లేదని దీనివల్ల కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతున ్నదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడం వల్లనే నిర్మాణాలు నిలిచిపోయాయని, గత ప్రభుత్వ హాయంలో డబ్బులు వృధా చేశారని ప్రతిపక్షాలు ద్వజమెత్తు తున్నాయి. గ్రామాలలో నిర్మించిన వైఎస్ఆర్ క్లీనిక్‌లలో ప్రజలకు అంతంత మాత్రంగానే వైద్యం అందుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయితీలలో..

• వివరాలు 2లో

## రైతులకు తుఫాన్ గుబులు



**కొత్తపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్తః**
మండలంలో ముమ్మరంగా వరికోతలు పరుగు పరుగు ధాన్యం తరలింపు వరి, పొగాకు రైతులకు తుఫాన్ గుబులు అలుముకుంది. గత రెండు రోజులు వాతావరణంలో మార్పుతో ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడం, జల్లులు కురుస్తుం డడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల, బావాపురం, వీరాపురం, శివపురం గ్రామాల్లో అత్యధికంగా వరి సాగుచేశారు. ప్రస్తుతం కోతలు జరుగుతున్నాయి. కోత దశలో ఉన్న వరి పంట గాలికి నేలకొరింది. దీంతో నష్టం వస్తుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం భారిగా కురిస్తే పొలాల్లోకి ట్రాక్టర్లు వెళ్లలేవని, ముమ్మరంగా కోతలుకోసి ధాన్యాన్ని ఎగువ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎదురుపాడు, ఎం లింగాపురం గ్రామాల్లో కోత కోసి పొగాకు పందిళ్ళను కాపాడుకో వడానికి రైతులు ఆష్టకష్టాలు పడుతున్నారు. ప్లాస్టిక్ పట్టాలతో కొట్టాలు వేస్తున్నారు.

## డివిజన్‌లో అపార్ వందశాతం పూర్తి చేయాలి

### - సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని,డిసెంబరు 3,ప్రభాతవార్త**
డివిజన్‌లో అపార్(ఆటోమెటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రే) వందశాతం పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అపార్ తక్కువ శాతం నమోదైన ప్రభుత్వ,ప్రైవేట్ పాఠ శాలల మరియు జూనియర్ కళాశాలల ప్రధానో పాధ్యాయులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ తక్కువ శాతం నమోదు కావడానికి గల కారణాలు గురించి ఆరాతీశారు. ఎక్కువగా రిజెక్షన్ ఉన్నాయన్నారు. రిజెక్షన్‌లో పేరు,వయసు,జెండర్ తప్పులను ఉన్న వాటిని ఉపాధ్యాయులు గ్రామంలో ఉండే పంచాయతీ కార్యదర్శితో నివృత్తి చేసుకుని సరి చేయాలన్నారు. ఆధార్ అప్‌డేషన్ సంబంధించి ముందుగా స్కూల్‌ను మ్యాపింగ్ చేసుకుని ఆధార్ అప్‌డేషన్ చేసుకోవాలన్నారు. ప్రతిఒక్క విద్యార్థికి అపార్ నమోదు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుని వందశాతం అపార్ నమోదుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఎంఈఓ-1,2 రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు,ఎమ్మిగనూరు ఎంఈఓ ఆంజనేయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## ఇది కథ కాదు..!

### : వంద సంవత్సరాల రియల్ స్టోరీ..

అది ఒక పల్లెటూరు. అక్కడ అందరికీ తెలివితేటలు ఎక్కువ. చిన్న, పెద్ద విషయాలకు ఒకేలా స్పందిస్తారు. ఇందులో మరొక ట్విస్ట్ ఏమంటే అందరికీ ఏదో ఒక పోగుతో అందరూ బంధువులే. కానీ దాయాదుల మధ్య కురుక్షేత్రం జరిగినట్లు తరచుగా వారి విషయాల్లో ఏదో ఒకటి జరుగుతూనే ఉంది. అ గ్రామంలో ముఖ్యంగా కొన్ని కులాలే ఉన్నాయి. గ్రామంలో ప్రతి ఒక్కరికీ క్షణికావేశం ఎక్కువ. ఏదైనా సమస్య మొదలైందా అంతే.. డిఎస్‌పి స్థాయి పోలీసు అధికారి అ గ్రామాన్ని సందర్శించాల్సిందే. అనంతరం పోలీసు పికెటింగ్ కొనసాగిస్తారు. ఇపుడు ఎవరూ ఊహించని విధంగా తెరపైకి ఒక సమస్య వచ్చింది. అది ఏమంటే పూర్వీకులు దానం ఇచ్చిన పొలంపై ప్రస్తుత వంశస్తుల మధ్య గిల్లికజ్జాలు.. ఇది కథ కాదు, ఇది జరిగిన కథ ప్రస్తుతం జరుగుతున్న వంద సంవత్సరాల రియల్‌స్టోరీ..



**మిడుతూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
మిడుతూరు మండలం పీరుసాహేబ్‌పేట గ్రామంలో దాదాపు 1100 జనాభా ఉంటుంది. గ్రామంలో మరో ప్రత్యేకత ఏమంటే కేవలం రెడ్డి, వాల్మీకి, వడ్డె, ముస్లీం, గొల్ల, నంబి, నేశ కులాలకు చెందిన ఒక్కొక్క గృహం ఉంది. మిగతా కులాలు అ గ్రామంలో లేరు. ఏదైనా అవసరం అయితే సమీపంలోని మిడుతూరు గ్రామం నుంచి అ కులాల సేవలు ఉపయోగించుకుంటారు. గ్రామ పరిధిలో ఇటీవల తరచుగా ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. దీనికి కారణం గ్రామంలో పెద్ద మనుషుల మధ్య ఐక్యత కొరవడడం, కొందరు తమకు ఎందుకులే అని పట్టించుకోక పోవడం, కొందరు ఇతర ప్రాంతాల్లో స్థిర పడడం. దీంతో గ్రామంలో ఐక్యమత్యత కొరవడి ఇంటికి ఒక పెద్దమనిషిలా తయారయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ చిన్న ఘర్షణ జరిగినా గ్రామంలో పరిష్కరించాల్సిన పరిస్థితులు ఉన్నా పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించడం సమస్య మరింత జఠిలం కావడం షరామామూలే అయింది. గ్రామంలో ఏ చిన్న సమస్య జరిగినా పెద్దదై పోలీసు ఉన్నతాధికారులు డిఎస్‌పి, సీఐ స్థాయి అధికారులు గ్రామాన్న సందర్శించి కౌన్సిలింగ్ ఇస్తూ హెచ్చరికలు జారీ చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇదిలా ఉండగా ఇటీవల గ్రామంలో..

• వివరాలు 2లో

## స్వపక్షంలోనే విపక్షం..

- మున్సిపాలిటీపై పట్టు బిగిస్తున్న ఎమ్మెల్యే గిత్తా
- భారీ పోలీసు బందోబస్తు ఉంటేనే మున్సిపల్ సమావేశాలు

**కొడితే కొట్టాలిరా.. సిక్స్ కొట్టాలి.. బిగిస్తే మున్సిపాలిటీపై పట్టు బిగించాలి. ప్రస్తుత సమకాలీన రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు పదువులు పొందినా నందికొట్కూరు పట్టణంలో పట్టు బిగించాలంటే ముందుగా మున్సిపాలిటీపై ఉక్కు పట్టు బిగించాల్సిం దేననే అలోచనతో ప్రజాప్రతినిధులు మైండ్‌సెట్‌లో ఫిక్స్ చేసుకున్నారు. ఎందుకంటే గతంలో ప్రతిపక్ష, అధికారపక్ష రాజకీయాలు కొనసాగాయి. ఇపుడు స్వపక్షంలోనే విపక్షం ఉండడంతో అధికారం కోసం కుమ్ములాటల్లో భాగంగా ప్రజాప్రతినిధుల కన్ను మున్సిపాలిటీపై పడింది.**



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
గతంలో ప్రజాప్రతినిధులు మున్సిపాలిటీపై పెద్దగా స్పందించకుండా చూసీచూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఈ యేడాది సార్వత్రిక ఎన్నికలు ముగిశాక అందరి దృష్టి మున్సిపాలిటీపై పడింది. అందుకు కారణం మున్సిపాలిటీలో వైకాపా అధికారం చెలాయిస్తుంది. ఎలాగైనా మున్సిపాలిటీపై పట్టు సాధించే కసితో నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో చాప కింద నీరులా పట్టు బిగిస్తూ, గతంలో జరిగిన అవినీతిపై కొరఢా ఝులిపించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఇది కత్తి మీద సామే అయినా ఎమ్మెల్యే జయసూర్య ముందుకు కదులుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన నందికొట్కూరు పట్టణం యేళ్లు గడిచినా పురపాలక స్థాయిలో అభివృద్ధికి అమడదూరంలో నిలిచిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మున్సిపాలిటీగా మారినా అప్పటి నుంచి ఇప్పటి వరకు చలామణి అయిన ప్రజాప్రతినిధులు గానీ, సంబంధిత ఉన్నతాధికారులు గానీ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గట్టిగా కృషి చేసిన దాఖలాలు అంతంతమాత్రమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ అనగానే శుభ్రతా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. కానీ ప్రస్తుత మున్సిపాలిటీ అవినీతికి కేర్ అఫ్ అడ్రస్‌గా మారిందని సాక్ష్యాత్తూ ఎమ్మెల్యేనే తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గతం నుంచి మున్సిపల్ చైర్మన్లకు, కమిషనర్‌లకు మధ్య పొంతన లేకపోవడంతో నందికొట్కూరు పట్టణ అభివృద్ధి కుంటుపడిన విషయం అందిరికీ తెలిసిందే. అధికారపార్టీ ప్రజాప్రతినిధులు..



• వివరాలు 2లో

## ఏపి వక్ఫ్‌బోర్డు.. రద్దు..!

### : మైనార్టి సంక్షేమ శాఖ జివో 47 ఉపసంహారణ
### : త్వరలో కొత్త బోర్డు ఏర్పాటు జరుగుతుందన్న మంత్రి



**నంద్యాల, డిశంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి :**
ఏపి వక్ఫ్ బోర్డు విషయంలో సర్కారు కీలక నిర్ణచయం తీసుకుంది.గత వైసిపి ప్రభుత్వం నియమించిన వక్ఫ్ బోర్డును రద్దు రద్దు చేసింది.ఈ మేరకు ప్రభుత్వం శనివారమే ఉత్తర్వులు జారీ చేసింది.గత ప్రభుత్వహయాంలో జారీ కాబడిన మైనార్టి సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జివో 47ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేపసిందని రాష్ట్ర న్యాయ మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ మంగళవారము ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జివోను రద్దు చేస్తూమైనార్టి సంక్షేమ శాఖ జివో 75 జారీ చేయడము జరిగిందని చెప్పారు. గత ఏడాది అక్టోటరు 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పటు కోసం నామినెట చేయబడ్డ సభ్యుల నియమాపకాలు తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత నా ్యయ స్థానాన్ని అశ్రయించడముతో వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోరుట్మ ద్యంతర ఉత ్తర్వులు జారీచేపిన విషయాన్ని మంత్రి ఈసందర్భముగా గుర్త చేశారు. వివిద రకాల న్యాయపరమైన సమస్యలు తల్తెత్తిర కారణంగా వక్ఫ్ బోర్డులో పిరపాన శూన్యత ఏర ్పడిందని ఈ సమస్యను పరిస్కరించేందుకు కేఊటమి ప్రభుత్తం గత ప్రభుత్వం జారీ చేసిన వివాదస్పదమైన జివో నెంబరు 75ను జారీ చేసిందని మంత్రి తెలిపారు. వక్ఫ్ అస్తుల నిర్వహణ మరియు పరిరోణ మైనార్టిల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకడు నేతృత్వంలో కటూమి ప్రభుత్వం కట్టుబడి ఉదంఇన అ దిశగనే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి వెల్లడించారు.






## సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా?

**నంద్యాల, డిశంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రం ప్రభుత్వం సాగు నీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేసినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 5వ తేది నుండి జరుగాల్సిన సాగు నీటిసంఘాల ఎన్నికలను తాల్కిలికంగా వాయిదా వేసింది. తుఫాన్ కారణంగా వరదల ప్రభావముతో వాయిదా వేసినట్లు తదుపరని తేదీలను త్వరలో ప్రకటిస్తామని ప్రభుత్వం తెలిపింది. మార్చి 15నుంచి 10వతరగతి పరీక్షలువచ్చేఏడాది మార్చి 15 నుంచి పదవతరగతి పబ్లిక పరీక్షలు నిర్వహించాలని విద్యావాఖ బావిస్తున్నట్లు తెలుస్తోంది? పరిక్షలు అత్యత్తమ పలితాలురాబట్టేందుకు సంక్రాంతి సెలవులోనూ తరగతులు నిర్వమించేందుకు సిద్దమైటనేఉక్ల సమాచారము ఉదయం 8గంటల నుండి సాయంత్రము 5గంటల వరకు అదివారాల్లోనూ క్లాసులు నిర్వహించాలని విద్యాశాఖ విడుదల చేసిన యాక్షన ప్లాన్లో రూపొందిం చారు. సంక్రాంతి సెలవులనుే కవలము 3 రోజులకు కుదించినట్లు సమాచారము.




## ఇదేమి నిర్లక్ష్యంరా..బాబు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో అర్థం కాని పరిస్థితి ఉందని చమత్కరిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పాలకులు కూడ అర్థాంతరంగా నిలిచిన పనులను పూర్తి చేసే ప్రయత్నాలను చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ సచివాలయ వ్యవస్థలో పల్లెలోనే కార్యాలయాలను ఏర్పాటుకు నూతన భవనాలను నిర్మించడం మంచిదే అయినప్పటికి వాటిని ఉపయోగంలోకి తీసుకుని రాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కూటమి పాలకులు కూడ నిలిచిన భవనాల పనులను పూర్తి చేయడానికి ప్రయత్నించక పోవడం శోచనీయం. ఏది ఏమైనప్పటికి ప్రజా దుర్వినియోగం జరగకుండ పాలకులు నూతన భవనాలను వినియోగించుకోవడంతో పాటు నిలిచిన నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రజలు కోరారు.

## స్వపక్షంలోనే విపక్షం..

**(మొదటి పేజీ తరువాయి ) :** పదవులు కొనసాగిస్తున్నా అధికారులకు, ప్రజాప్రతినిధులకు సఖ్యత లేకపోవడం అనేది ఇప్పటికీ కొనసాగుతుంది. దీంతో తరచుగా కమిషనర్ల బదిలీలు కూడా ఒక ఉదాహరణ. ప్రస్తుత చైర్మన్ సుధాకరరరెడ్డి వైకాపా పార్టీ నుంచి పదవి పొందినా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోని ఒక వర్గంలో కొనసాగుతున్నాడు. మెజారిటీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోనే మరో వర్గంలో కొనసాగుతన్నారు. ఏదైనా ఒక కార్యక్రమంలో ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. కానీ ఇక్కడ అధికార పార్టీలోనే రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అయితే ఈ సమస్య పట్టణ అభివృద్ధిపై ప్రభావం చేపే అవకాశాలు కనబడుతున్నాయి. ఎందుకంటే మున్సిపాలిటీ నుంచి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కావాలన్నా, పనులు జరగాలన్నా అందరూ కలిసికట్టుగా కొనసాగాల్సిందే. కానీ పట్టణ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా నిర్ణయాలు తీసుకునే మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాలకు కౌన్సిలర్లు హాజరు అయ్యే విషయంలోనే రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. ఎలాగంటే ఒక పనికి సంబంధించిన బిల్లు పాస్ కావాలన్నా కొన్ని పద్దతులు, నిబంధనలు, తీర్మానాలు ఉంటాయి. కానీ అభివృద్ధి పనుల మంజూరు, వాటి పనితీరుపై జరిగే అతి ముఖ్యమైన సర్వసభ్య సమావేశాలతో పాటు ఇతర కార్యక్రమాల్లో అమోదం తెలిపే విషయాలపై ఈ పనులు కొనసాగుతాయా లేదా అనే సందిగ్ధత నెలకొంటుంది. మరి ఎలాంటి అభివృద్ధి లేకున్నా మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు పన్నులు వసూలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. మున్సిపాలిటీ తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి అడ్డంకులు ఎన్ని వస్తున్నా నందికొట్కూరు పట్టణం అభివృద్ధిలో పరుగెత్తించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మున్సిపాలిటీకి మూలస్తంభాలైన కౌన్సిలర్లను చైతన్య పరుస్తూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, అవినీతికి ప్రాధాన్యత ఇవ్వకండని చెబుతూ తన వంతుగా ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటి వరకు జరిగిన ప్రతి సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పాల్గొంటున్నారు. ప్రతి సమావేశంలో అభివృద్ధి మంత్రమే జపిస్తున్నా అందుకు తగినట్లు కార్యరూపం దాల్చడం లేదనే అరోపణలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా కౌన్సిలర్ల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. ఎందుకంటే ప్రజాప్రతినిధులు ఏకతాటిపై లేనందు వల్ల తమ నిర్ణయాలను, ప్రజా సమస్యలను బహిరంగంగా చెప్పుకోలేక, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామో, నెరవేర్చలేమో అనే అభద్రతా భావంతో ఉన్నామని మెజారిటీ కౌన్సిలర్లు అనుకుంటున్నారు. మున్సిపాలిటీ అనగానే శుభ్రతకు కేర్‌అఫ్‌అడ్రస్‌గా ఉండాల్సిన మున్సిపాలిటీ అంతా చెత్తా చెదారం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతుంది. మరి కింకర్తవ్యం ఏమిటి ? భవిష్యత్‌లో కూడా మున్సిపాలిటీ ఇలాగే కొనసాగుతుందా ? ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నా గతంలో చైర్మన్, కౌన్సిలర్లు అందరూ వైకాపా పార్టీకి చెందిన వారే. సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం వీరందరూ తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అయితే తెలుగుదేశం పార్టీలోనే రెండు ప్రధాన వర్గాలకు వీరు చీలిపోయారు. కానీ వైకాపాలో అందరు కలిసికట్టుగా ఉన్నా తెలుగుదేశం పార్టీలోకి వచ్చేలోగా వారి మధ్య ఐక్యత లోపించినట్లు పరిస్థితులు మారాయి. వీరి మధ్య మనస్పర్థలు కొనసాగినా వీరి ప్రయత్నాలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంత వరకు దోహదపడతాయి. ఈ పరిస్థితుల్లో రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే జయసూర్య నందికొట్కూరు మున్సిపాలిటీని ఏమేరకు అభివృద్ధి బాటలోకి తెస్తాడా అనేది వేచి చూడాలి.. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతుందనే సమాచారం రాగానే మొట్టమొదట పోలీసులు ఉలిక్కి పడతారు. ఎందుకంటే అక్కడ వాదోపవాదాలకు దిగేది అందరూ అధికార పక్షానికి చెందిన వారే. దీంతో కర్ఫ్యూ వాతావరణం తలపించేలా ఇద్దరు సీఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీసులు మున్సిపాలిటీకి చేరుకుని అ రోజంతా ఏమి జరుగుతుందోనని క్షణక్షణం ఉత్కంఠతతో తమ విధులు నిర్వహించడం పోలీసులకు అలవాటు అయిపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా డిఎస్‌పినే స్వయంగా మున్సిపల్ సమావేశానికి హాజరై పరిస్థితులు చక్కదిద్దడం గమనార్హం.

## ఇది కథ కాదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దాయాదుల మధ్య 100 సంవత్సరాల చరిత్ర తిరగతోడి ఇపుడు ఒకే కుటుంబంలో వంశస్తుల మధ్య సమస్యలు మొదలై వారు కార్యాలయాల చుట్టూ న్యాయం కోసం తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు నూరు సంవత్సరాల క్రితం పీరుసాహేబ్ పేట గ్రామానికి చెందిన రెడ్డివారి వీరారెడ్డి, రెడ్డివారి శివరామిరెడ్డి, రెడ్డివారిల తండ్రి స్వామిరెడ్డి హయాంలో అంజనేయ స్వామి, ఈశ్వర స్వామి, శ్రీ రామచంద్ర స్వామి దేవాలయాల ధూపదీప నైవేధ్యాల కోసం 10 ఎకరాల 75 సెంట్ల పొలం దానం ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇందులో 1050 సర్వే నెంబర్‌లో 8 ఎకరాలు, 224 సర్వే నెంబర్‌లో 2.75 సెంట్లు దేవేడి పేరిట దానం ఇవ్వడానికి సంకల్పించారు.

కాగా. ఈ పొలం వంద సంవత్సరాల క్రితం పై దేవాలయాలపై రిజిస్ట్రేషన్ చేశారు. కానీ అ పొలం అన్‌లైన్‌లో దేవాలయాల పేరిట మార్పు చేయలేదు. కాగా అ వంశస్తులైన ఇప్పటి వరకు శివశంకర్‌రెడ్డి, జ్యోతిలక్ష్మి, నాగేశ్వరరెడ్డి, పురుషోత్తమరెడ్డి, రామమోహన్‌రెడ్డి, సుశీలమ్మ, గంగాధరరెడ్డి పేర్ల మీద అన్‌లైన్‌లో పై పొలం కొనసాగింది. అయితే ఇటీవల దేవాలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం దేవాలయాలకు మాన్యం ఇచ్చిన ఏడుగురు దాతల్లో అరు మంది దాతలు ఇటీవల తమ పేరు మీద రిజిస్ట్రేషన్ వరకు ఉన్న పొలాన్ని అన్‌లైన్‌లో దేవాలయాల పేరిట మార్చారు. కానీ ఇక్కడే దాయాదుల మధ్య కురుక్షేత్రం మొదలైంది. ఏమంటే ఈ దాతల్లో గంగాధరరెడ్డి అనే వ్యక్తి తమ పొలాన్ని ఎండోమెంట్‌కు అప్పజెబుతానని మెళిక పెట్టాడు. అసలు విషయం ఏమిటంటే పై అరు మంది మాన్యం దాతలు దేవాలయాల పేరు మీదనే మాన్యం పెట్టి ఒక ట్రస్టు ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా దేవాలయాల అలనా పాలనా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ మరోవ్యక్తి గంగాధరరెడ్డి నేను ట్రస్టులో చేరను, కావాలంటే దేవాలయానికి దానంగా ఇచ్చిన పొలాన్ని ఎండోమెంట్‌కు అప్పజెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడంతో అసలు కథ మొదలైంది. బంధువులు అయిన ఇరువురి మధ్య సమస్య జఠిలమై వారి మధ్య గిలికజాలు మొదలయ్యాయి. ఇరు వర్గాలు సమస్యను తహశీల్దార్, ఎంపిడిఓ, అర్‌డిఓ స్థాయికి చేరుకుని ఆ సమస్యను విన్నవించుకున్నాయి. సరే, ఈసమస్య ఇంతటితో ఆగుతుందా, లేదా, మరింత జఠిలమవుతుందా అనేది గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారి ఉత్కంఠత నెలకొంది. ఇపుడు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వీరు భవిష్యత్తులో ఏ స్థాయికి చేరుకుంటారో అనేది అందరిలో చర్చనీయాంశమైంది. ఈ సమస్య మరింత జఠిలం కాకుండా సామరస్యంగా పరిష్కరించడానికి గ్రామ పెద్దలు లేదా అధికారులు ప్రయత్నించాల్సిన అవసరం ఉంది. లేదంటే వంద సంవత్సరాలుగా జరుగుతున్న కథ ఏ మలుపు తిరుగుతుందో..! భూమి అంటే ఎంతో విలువైంది. ఒక ఎకరా పొలం 20లక్షల రూపాయల పైన పలికే ఈ భూమిని మంచి ఉద్దేశంతో దేవాలయానికి ధూపదీప నైవేధ్యాల కోసం వారి పెద్దలు కేటాయించారు. పూర్వీకుల మంచి ఉద్దేశ్యాన్ని ఇపుడు ఉన్న వంశస్తులు వారికి చెడ్డ పేరు తేకుండా ఒక మంచి నిర్ణయానికి వచ్చి పది మందికి మార్గదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**గడివేముల, డిశంబర్03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని భవిత సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్ హెచ్ఎం ఎస్.సునీత, బూజునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా భవిత సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో మేనరిక వివాహాలు వద్దు, దివ్యాంగత్వము శరీరానికే కానీ మనసుకు కాదు అని, దివ్యాంగుల ఐక్యత వర్ధిల్లాలన్నారు. దివ్యాంగుల విద్య-సహిత విద్య, దివ్యాంగులు కాదు-విభిన్న ప్రతిభావంతులు అంటూ స్లోగన్ వినిపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులు చేతులమీదుగా భవిత సెంటర్‌లో కేకు కట్ చేసి, వివిధ రకాల క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎస్ హితాయతుల్లా, డీటీపీ విజయకుమార్, సీఆర్‌పీలు నాగరాజు, చంద్రనాయక్, ఐఈఆర్‌టీలు పక్కీర్‌సాహెబ్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేవిధంగా అవగాహన

**చాగలమర్రి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పులు అయ్యేవిధంగా గర్భవతులకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సిడిపిఓ తేజశ్విని కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి అంజలి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశంలో ఆమెమాట్లాడుతూ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సౌకర్యాలను వివరించి ప్రభుత్వాసుపత్రులలో కాన్పులుఅయ్యేవిధంగా కృషిచేయాలన్నారు. తద్వారా వారు ప్రభుత్వం నుండి పొందే లబ్దిని కూడ వివరించాలన్నారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారు ఆహారపదార్థాలపై పోస్టర్స్, స్టిక్కర్స్ ద్వారా అవగాహన కల్పించారు. సిహెచ్ఓ రమణమ్మ, వెంకటమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

**హొళగుంద, డిశంబర్03, ప్రభాతవార్త;** పంటల సాగులో రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలను పాటించాలని మండల వ్యవసాయాధికారి శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏ పంట సాగుచేయాలో తెలుస్తుందన్నారు. అంతేకాకుండా పంటలకు చీడపీడ తెగుళ్లు నివారించేందుకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో కూడా రైతులు తెలుసుకోవాలన్నారు. అంతేగాకుండా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులు సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**గడివేముల, డిశంబర్03, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారంనాడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలను, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఐఈఆర్‌టీ బాలచెంచలక్ష్మమ్మ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించాలని, వారిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

**కౌతాళంరూరల్, డిశంబర్03, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు, సూపరింటెండెంట్‌లు మల్లికార్జున, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో రూ.1,20,75,027 నగదు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, పోలీసులు, శ్రీ భ్రమరాంబ సేవాసమితి వారు పాల్గొన్నారు.

## పిల్లలకు పేర్లు వారికి ఇచ్చే టీకాల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** ఆరోగ్యకేంద్రాల పరిధిలోని పిల్లల పేర్లు వారికి ఇచ్చే టీకాల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలని సర్వలెన్స్ అధికారి డాక్టర్ వరుణ్ దర్మన్ తెలిపారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యవేక్షకులకు సార్వతిక వ్యాధి టీకాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.నాగప్రసాద్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి షెడ్యూల్డ్ ప్రకారం టీకాలు ఇవ్వడం వల్ల పోలియో కంఠసర్పి, క్షయ, కామెర్లు, కోరింత దగ్గు ధనుర్వాతము, నిమోనియా వంటి జబ్బులు రాకుండా నియంత్రించవచ్చన్నారు. ఆరోగ్యకేంద్రస్థాయిలో ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే సమన్వయ కర్త హేమలత, న్యూక్లియస్ మెడికల్ అఫీసర్ డా.మల్లిఖార్జునరెడ్డి, క్షేత్రస్థాయి పర్యవేక్షకులు, ఆరోగ్యవిద్యాబోధకురాలు పద్మావతి, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

## పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**చాగలమర్రి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాల వల్ల పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండలంలోని నగళ్ళపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వరి, మినుము కోత దశలో ఉన్నందు వల్ల వర్షాలను అనుసరించి పంటకోత చేయాలన్నారు. కోసిన ధాన్యంపై ఎలాంటి పురుగు ఆశించకుండా ఆరబెట్టుకోవాలన్నారు. నేలవారిన వరిపైరును మొలకెత్తకుండా కట్టలు కట్టుకోని నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జొన్నపైరు కంకిదశలో ఉన్నందున పురుగు ఆశించకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తడిచిన వరిధాన్యంపై 5 శాతం ఉప్పుద్రావనం పిచికారి చేసుకుంటే మొలకెత్తకుండా జాగ్రత్తపడవచ్చన్నారు. పంటల భీమా కొరకు రైతులు ఈనెల 15 వరకు ప్రిమియం వాట చెలి ంచుకోవన్నారు. రైతులు వారి పరిధిలోని రైతు సేవా కేంద్రం నందు పంటలు వేసిన పత్రం ద్వారా ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్కు తీసుకొని మీసేవా కేంద్రాల్లో , సిఎస్‌సి కౌంటర్ల నందు చెల్లించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**కర్నూలు విద్య, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో మంగళవారం అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డివిఆర్ సాయి గోపాల్ వైస్ ఛాన్సులర్ క్లస్టర్‌యూనివర్శిటి కర్నూలు వారు మైక్రోబైల్ కాలుష్యం గురించి వివరించారు. ప్రతి విద్యార్థి కాలుష్య నివారణకు తోడ్పడాలని సూచించారు. రిజిష్టర్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రసాయనాలను తగ్గించడం వల్ల కాలుష్యాన్ని ఎలా తగ్గించాలో వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులైన పివి కిశోర్‌రెడ్డి ఈఈఆర్వో ఏపీ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం ఎలా అవుతుందో దాన్ని తగ్గించే పద్ధతులు సవివరంగా వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ విక్షచణారహితంగా చెట్లను తొలగించకపోతే కాలుష్యాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. అనంతరం వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి, డా.కె నాగరాజశెట్టి, డా.బి అనూష, డా.బి వెంకన్న, డా.ఎం బాలరాజు, డా.బి బాబు, డా.ఎం మీరాల్టప్ అహమ్మద్‌లు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంకు పోటో కెమేరా విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్03,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంకు హైదరాబాద్ వాస్తవ్యులు బి.సాంబశివరావు ఫ్రైమార్కు ఎంటర్‌ప్రైజెస్ వారు రమారమి రూ.5,92,000/-ల విలువ చేసే ఫోటో కేమారాను విరాళంగా దేవస్థానం కార్యనిర్వహాణాదికారి ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్ సమక్షంలో దాతలు అందజేసారు.ఈ కార్యక్రమంలో శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు,హెచ్.వీరయ్యస్వామి,సీనియర్ వేదపండింతులు గంటి రాధకృష్ణశర్మ,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.ఫోటొ కేమేరాను అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు,లడ్డుప్రసాదాలను అందజేయడం జరిగింది.

## ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**– తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి**

**ఆలూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వైకుంఠం జ్యోతి పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఆలూరు నియోజకవర్గం గత ఐదు రోజుల నుంచి సభ్యత్వ నమోదులో మొదటిస్థానంలో నిలుస్తుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు నాయకులు,కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. కావున ప్రతి కార్యకర్త సభ్యత్వం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కుటుంబ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుంది

**ఆదోని,డిసెంబరు 3,ప్రభాతవార్త**

జనసేన పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా నిలుస్తుందని జనసేన మండల అధ్యక్షులు యం తాహెర్‌వలి,మండల నాయకులు శాంతలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మదిరె గ్రామంలో ఆయన మాట్లాడుతూ 2003-04లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వచ్చాయని ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రజలందరికి మేలు జరగాలన్న ఉద్దేశ్యంతో అర్హులైన వారందరికి ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండ జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ప్రజలందరు తమ తమ స్థలాలలో నివాసం ఉండే చోట విద్యుత్ స్థంబాలు,దీపాలు,మురికి కాలువలు,సిసిరోడ్డు,తాగునీటి సరఫరా ఇలా ఏ ఇబ్బంది లేకుండ పరిష్కరిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీలు బాగుండాలని గ్రామీణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారన్నారు. గ్రామ ప్రజలందరు కూడా తమకు కేటాయించిన ఇంటి స్థలాలలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులు చిన్నఈరన్న,శ్రీనివాసులు,భీమన్న,అంజినయ్య,అయ్యప్ప,రజాక్,ఖాదర్,మాభాష,అంజనమ్మ,హనుమంత మ్మ,రాములమ్మ,ఖాజాబి తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లింపు సమస్యలపై 108ఉద్యోగులకు సబ్‌కలెక్టర్‌కు వినతి

**ఆదోని,డిసెంబరు 3,ప్రభాతవార్త**

జీతాలు చెల్లింపు సమస్యలపై 108 ఉద్యోగులు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 108అంబులెన్స్ సర్వీస్‌లో ప్రభుత్వ ఆధీనంలో వచ్చినటువంటి కంపెనీ ద్వారా భారీ వ్యత్యాసంతో జీతాలు చెల్లింపులను ఎదుర్కొంటున్నామన్నారు. మాకు జీతాల విషయంలో స్లాబ్ విధానం అని చెప్పి కేవలం నోటి మాటలతో చెప్పి ఎటువంటి ఆధారాలు లేకుండా జీఓ కానీ,కాగితం రూపంలో కానీ ఎటువంటి ఆధారం లేకుండ సుమారు జీతాల చెల్లింపులో రూ.10వేలు వ్యత్యాసంతో జీతాలు చెల్లిస్తున్నారన్నారు. అలాగే పిఎఫ్ విషయంలో ఎంప్లాయర్ మరియు ఎంప్లాయిస్ షేర్స్ రెండు మా ఎంప్లాయిస్ దగ్గర కట్ చేయడం జరుగుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. మా ఎంప్లాయిస్ సుమారు 2300మంది ఉన్నారని మాకు తగిన న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.

## పంట భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

రబీ సీజన్‌లో వేసిన పంటలకు పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని శివపురం, గుమ్మడాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వేసుకున ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు అనంతరం మీసేవా సెంటర్‌లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకానికి నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వరి గింజలు తడిచినట్లయితే మొలకెత్తకుండా ఉండడానికి ఐదుశాతం ఉప్పు ద్రావణాన్ని పనులపై ఉండే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గుమ్మడాపురం గ్రామ సర్పంచ్ నక్క విజయకుమార్, ఉప సర్పంచ్ శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**నందవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని డిఆర్డీఏ స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం రాఘవేంద్ర అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరు విభిన్న ప్రతిభావంతుల పట్ల చిన్నచూపు అవహేళన చేయకుండా వారితో స్నేహపూర్వకంగా సమానభావం అందరి పట్ల ప్రేమ కలిగి ఉండాలని తెలిపారు. ముందుగా డిఆర్డీఏ ఉద్యోగులు సిసిలు చిన్నమ్మ, భీమేష్, బసన్న, మంగమ్మ, దస్తగిరి లక్ష్మీలను శాలువలతో సత్కరించి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. దివా ్యంగులకు అవయవ లోపాలు వారికి భగవంతుడు ఇచ్చిన గొప్పవరం అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు, శిక్షణ, ప్రత్యేక సౌకర్యాలు నేటికి అమలుపరుస్తు వారిని గౌరవిస్తుందని తెలిపారు. వికలత్వం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్పవరంగా భావించి వారిని ఎల్లప్పుడు సంతోషంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీగల్ కో-ఆర్డినేటర్ మధు, సిసిలు ముక్కన్న, జనార్ధన్, వసుంధర, ఝాన్సీ, ఎంఎంఎస్ అకౌంటెంట్ నాగవేణి, ఎఫ్ఈఓ అకౌంటెంట్ లక్ష్మీ, విఓఏలు దస్తగిరి, మ ంగమ్మ, వీరన్న, సురేష్, బసవరాజు, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం..!

**దేవనకొండ,డిసెంబరు 3,ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని 255వ బూత్ ఇంచార్జ్ చాంద్ భాషా అన్నారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు దేవనకొండలోని సంతమార్కెట్ దగ్గరలో రూ.5లక్షలతో సిసిరోడ్డు వేశారు. ఈ సందర్భంగా 255వ బూత్ ఇంచార్జ్ చాంద్ భాషా మాట్లాడుతూ సంతమార్కెట్ దగ్గర వర్షం వస్తే అంత బురదమయంగా మారేదని సిసిరోడ్డు వేయడం వల్ల ఇబ్బందులు తొలగిపోయాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో ప్రతి కాలనీలో సిసిరోడ్లు వేస్తామన్నారు.

## మార్లమడికి,చిన్నహ్యాట గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**హొళగుంద,డిసెంబరు 3,ప్రభాతవార్త**

మండల పరిధిలోని మార్లమడికి,చిన్నహ్యాట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో గ్రామ విత్తన పథకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విత్తనం నుండి పంట కోత వరకు రైతన్నలకు మూడు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి అర్థమయ్యేలా వివరించడం జరిగిందన్నారు. రబీ 2024నుండి రైతులు వారు సాగుచేసిన శనగ పంట ఎకరాకు రూ.420లు,జొన్నకు రూ.297లు,వరికి రూ.630లు,వేరుశనగర రూ.480లు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంకు అర్హత పొందాలన్నారు. శనగ,వేరుశనగ,జొన్న పంటలకు ఈ నెల 15వ తేదీ,వరి పంటకు మాత్రం ఈ నెల 31వ తేదీలోపు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకులే ప్రీమియంలు చెల్లిస్తాయన్నారు. బ్యాంకు రుణం తీసుకోని వారు సిఎస్‌సి కామన్ సెంటర్‌లో సంప్రదించి తమ తమ ప్రీమియంలు చెల్లించాలన్నారు. రబీ 2024కు సంబంధించి ఈక్రాప్ బుకింగ్ మొదలైందని రైతన్నలు తమ తమ గ్రామాల్లో ఉండే ఆర్ఎస్‌కె సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**ఆదోనిలీగల్, డిశంబర్03, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని తిరుమలనగర్‌లో భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడారు. దివ్యాంగ పిల్లలను ప్రేమించాలి, వారి శ్రేయోభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఇలాంటి పిల్లలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ పాఠశాలకు సక్రమంగా పంపించి దివ్యాంగుల పిల్లల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. దివ్యాంగుల పిల్లలను ఎవరు కూడా కించపరచకుండా వారిని సాధారణ విద్యార్థులతో పాటు ప్రోత్సహించి అన్ని రకాల సదుపాయాలను విద్యాబుద్ధులను వారికి అందించి వారి యొక్క అభివృద్ధికి పాటుపడాలని వివరించారు. అదేవిధంగా భవిత కేంద్రంలో ఉన్న సిబ్బంది దివ్యాంగుల పిల్లల పట్ల శ్రద్ధ చూపిస్తూ అహర్నిశలు దివ్యాంగుల పిల్లల యొక్క శ్రేయోభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.నగర్ పాఠశాల హెచ్ఎం ఎం.నిర్మలమ్మ, టి.విజయలక్ష్మి, భవిత టీచర్లు ఎం.శాంతకుమార్, మౌనిక, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకుమారస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్03,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిథి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశష్ఠ అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడుతున్నాయి.కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు,దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి.అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని,జనులకు ఆయురారోగ్యాలు కలగాలని,వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని,జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**నంద్యాల టెక్కె, 03 డిసెంబరు, ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాలలో మంగళవారం భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల పట్టణం పురపాలక టౌన్‌హాలులో దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్ సహకారంతో 1000మంది దివ్యాంగులకు రూ.5లక్షలు విలువ చేసే కుట్టుమిషన్లు, చక్రాల కుర్చీలు, దీర్ఘవ్యాధిగ్రస్తులకు మందులు, వినికిడి యంత్రాలు, ఉపకార వేతనాలు, నిత్యావసర వస్తువులు, ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ ఎంపీవీ.రమణయ్య నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎన్ఎండీ.ఫయాజ్, డా.జి.రామకృష్ణారెడ్డి, పి.మౌలాలిరెడ్డి, భవనాశి నాగమహేష్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల జాలి పడడం కాకుండా వారు ఆత్మవిశ్వాసంతో, స్వశక్తితో జీవించేందుకు సమాజం తన వంతు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గత రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**మద్దికెర,డిసెంబరు 3,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు భవిత సెంటర్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారులు రంగస్వామి,గోపాల్‌లు హాజరై మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు సాధారణ పిల్లలతోటి అన్ని విద్య,ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు ప్రభుత్వం కల్పించిన హక్కులను మరిచిపోకుండ ఉండడానికి,నాయకులు, అధికారులకు తెలియజేయడానికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం దివ్యాంగులైన పిల్లలకు బహుమతలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్,ఐఈఆర్‌టి ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి,మాదవిలత,ఫిజియోథెరపీ బాబయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్‌మీటింగ్ విజయవంతం చేసేందుకు ప్రణాళిక సిద్దం

**– ప్రిన్సిపాల్ సుజన**

**పగిడ్యాల, డిశంబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటిమి ప్రభత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డిశంబరు 7వతేదీన చేపట్టనున్న మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేసేందుకు ప్రణాళిక సిద్దం చేశామనీ ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరు అయ్యేందుకు ప్రణాళికను ఏపి మోడల్‌స్కూల్ ఉపాధ్యాయ బృందంతో చర్చించడం జరిగిందన్నారు. 13రకాల కమిటీలను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించేందుకు కార్యక్రమం చేపట్టదలిచామన్నారు. ఆహ్వాన పత్రికలు ప్రజాప్రతినిధులైన జెడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్, దాతలను, పూర్వపు విద్యార్థులను ఎస్ఎంసి చైర్మెన్, వైస్ చైర్మెన్, కమిటీ సభ్యులను ఆహ్వానించి మెగా పేరెంట్స్ కమిటీ విజయవంతం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్దం చేశామనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ప్రిన్సిపాల్ కోరారు.

## నంద్యాల గిరిజన సంక్షేమ హాస్టల్ అధికారులను సస్పెండ్ చేయాలి

**ఆదోనిలీగల్, డిశంబర్03, ప్రభాతవార్త;** నంద్యాల గిరిజన సంక్షేమ హాస్టల్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి ఎరుకుల మోపిరి సూర్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక ఎన్‌టీఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాలలోని బొమ్మల సత్రం గిరిజన సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న సతీష్ అనే విద్యార్థి హాస్టల్‌లో కనీస సౌకర్యాలు, మరుగుదొడ్డి లేక కాలకృత్యాల కోసం బయటికివెళ్లే పరిస్థితిలో హాస్టల్ వెనక సైడ్ రైలు గేటు దాటుతుండగా రైలు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగిందన్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థి మృతికి పరోక్షంగా కారణమైన నంద్యాల జిల్లా డీటీడబ్ల్యూఓ శివప్రసాద్, ఏటీడబ్ల్యూఓ హుసేనయ్యలను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. వెంటనే దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## అనుమతి పొందిన ప్రత్తి విత్తనాలను మాత్రమే ప్రాసెసింగ్ చేయాలి

**నంద్యాల టెక్కె, 03 డిసెంబరు, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ నుండి అనుమతి పొందిన ప్రత్తి విత్తనాలను మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవీ.మురళీకృష్ణ పేర్కొన్నారు. నంద్యాల పట్టణ శివారులోని శ్రావణలక్ష్మీ సీడ్స్ కంపెనీని మంగళవారం నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావుతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి వైవీ.మురళీకృష్ణ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శ్రావణలక్ష్మీ సీడ్స్ కంపెనీలోని రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి పంపే విత్తనాల నిల్వలను కంపెనీ వారీగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని సూచించారు. ప్రతినెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిల్వల సమాచారాన్ని కంపెనీల వారీగా మండల, జిల్లా వ్యవసాయ అధికారులకు అందజేయాలని తెలిపారు. విత్తన చట్టం అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మరలా బనగానపల్లె గ్రామ పంచాయతీకి పూర్వ వైభవం వచ్చేనా

- గత రెండు దశాబ్దాల క్రితం గ్రామ పంచాయతీ అభివృద్ధిని పరుగులు పెట్టించిన వైనం
- అందరికి అందుబాటులో సేవలు అందించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె అసెంబ్లీ సెగ్మెంట్ నియోజకవర్గం అయినప్పటికి మేజర్ గ్రామ పంచాయతీగానే చరిత్రలో నిలిచింది. దీనికన్నా విస్తీర్ణంలో చిన్నదైనా ఆళ్లగడ్డ గత పన్నెండు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ కావడం జరిగింది. అయితే గత ఇరవై సంవత్సరాల క్రితం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు బీసీ రాజారెడ్డి సర్పంచ్‌గా పనిచేసి ఆయన సేవలను బనగానపల్లె ప్రజలకు అందించారు. అయితే అప్పటికే దాదాపుగా ఐదు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన షాలిఖాన్ పై తలపడి బీసీ రాజారెడ్డి విజయం సాధించారు. ఈఎన్నికలో బీసీరాజారెడ్డిని ఏకగ్రీవం చేయాలని పలువురు షాలిఖాన్‌ను కోరినప్పటికి ఆయన నిరాకరించారు. ఎట్టకేలకు బీసీ రాజారెడ్డి సర్పంచ్‌గా ఎన్నికకావడం జరిగింది. ఆ సమయంలో బీసీ రాజారెడ్డి ఎన్నడులేని విధంగా బనగానపల్లెలో అభివృద్ధిని పరిచయం చేశారు. అదే విధంగా బనగానపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులను పరుగులు పెట్టించారు. ఈ మేరకు పట్టణంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లను, డ్రైన్‌లను నిర్మించి ప్రజల గుండెల్లో ఎప్పటికి గుర్తుండిపోయేలా పనులు చేశారు. అదే విధంగా పట్టణ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించారు. దీంతో బీసీ రాజారెడ్డి అంటే పట్టణ ప్రజలకు అపారమైన గౌరవంతోపాటు అభిమానం ఇప్పటి వరకు కొనసాగుతుంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపునకు బీసీ రాజారెడ్డి చాలావరకు కృషి చేశారు. కొన్ని అనివార్య కారణాలవల్ల 2019 ఎన్నికల్లో బీసీ జనార్దనరెడ్డి పరాజయం పొందారు. తరువాత 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపుకు ఆయన సోదరుడు బీసీ రాజారెడ్డి అలుపెరగని పోరాటం చేసి గెలుపుకు దోహదం అయ్యారు. అయితే సర్పంచ్‌ల ఎన్నికల రిజర్వేషన్‌లో భాగంగా ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వరకు పూర్తి కావడం



జరిగింది. తదనంతరం మరల ఓసీకి అవకాశం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఓసీకి అవకాశం వస్తే మరల బీసీరాజారెడ్డి సర్పంచ్ కుర్చీలో కూర్చుంటారని బనగానపల్లె ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నాయకుడు మరల సర్పంచ్ పదవి అధిరోహించి వారికి మరింత అభివృద్ధిని వారి జీవితాల్లో వెలుగులను నింపుతారని పలువురు ఎదురు చూస్తున్నారు.

## కౌలు రైతులు, ఈనెల 15, క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేయించుకోండి

: మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి

**ఆత్మకూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఈనెల 15వ తేదీ లోపు రబీ సాగులో పంటలను క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు కౌలు రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని కురుకుంద కొట్టాల చెరువు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రబీ సాగులో రైతన్నలు వేసిన పంటలను రైతు సేవ కేంద్రాలలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు విత్తన ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా వరి పంటలో రైతు యాజమాన్యులు కౌలు రైతులకు పంటల పద్ధతుల గురించి అవగాహన కల్పించారు రైతులకు ఏదైనా సలహాలు కావాలంటే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తెలియజేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ రైతులు సచివాలయ సిబ్బంది తదితరులు

## పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ఆత్మకూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతుల విద్యను ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయిని ప్రభావతి అన్నారు. మంగళవారం పట్టణంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయినీ ప్రభావతి మాట్లాడుతూ వివిధ ప్రతిభావంతులను చిన్నచూపు చూడకుండా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉన్నత విద్యాభ్యాసానికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని తెలిపారు , దివ్యాంగులు ఏదో ఒక లోపం ఉన్నప్పటికీ ఆ లోపాన్ని అధిగమించి అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారికి ప్రభుత్వము అనేక అవకాశాలు కల్పించిందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ పి మంజు మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు శోభన్ బాబు నాయక్,ప్రమీల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ క్రీడలకు రాష్ట్రంలోనే ప్రత్యేక గౌరవం

: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో క్రీడలు
: ఆత్మకూరులో త్వరలో రాష్ట్ర స్పోర్ట్స్ క్రీడల అకాడమీ ఏర్పాటుకు శ్రీకారం
స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా



**ఆత్మకూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త :** క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కు రాష్ట్రంలోని ప్రత్యేక గౌరవం దక్కింది మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అణి మినీ రవి నాయుడు చేతుల మీదుగా నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గ్రామీణ, పట్టణానికి చెందిన జాతీయస్థాయి కో కో క్రీడాకారుడు వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబ్ బాషాని జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారుడు నందన వెంకటేశ్వర గౌడ్ ఆత్మకూరు కరాటే శిక్షణ గౌరవ అధ్యక్షులు ఎన్ ఎస్ అసదుల్లా లెవెల్2 వాలీబాల్ ఇంటర్నేషనల్ కోచ్ నక్కా శ్రీనివాసులు ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ రైల్వే నిమ్మి కృష్ణ యాదవ్ లను ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ..శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు ప్రాంతంలో క్రీడాకారులకు ఉత్సాహాన్ని అందించి గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని అన్నారు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గౌరవం దక్కడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు త్వరలోనే ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు చదువుతోపాటు విద్యార్థులకు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమందికి వివిధ రంగాలలో క్రీడలు నిర్వహించి క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి నేడు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ యువ కెరటం నారా లోకేష్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రతిభకు వైకల్యం అడ్డురాదు..

**తుగ్గలి,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ప్రతిభ గలవారికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డుకాదని ఈఓఆర్‌డి శ్రీహరి,ఏపిఓ హేమసుందర్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీలతలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో సీక్రెడ్ కార్యాలయం నందు వెన్నెల వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో వెన్నెల మండల వికలాంగుల సమైక్య అధ్యక్షురాలు ప్రసన్నరాణి అధ్యక్షతన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీక్రెడ్ ఆఫీస్ నుండి ప్రధాన రహదారిపై తహశీల్దార్ కార్యాలయం మీదుగా రైల్వే అండర్ బ్రిడ్జి పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులను అడ్డపేర్లతో పిలవరాదన్నారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వైకల్యం అనేది మనిషికే కానీ మనసుకు కాదన్నారు. సకలంగుల కంటే విభిన్న ప్రతిభావంతుల్లో మానసిక స్థితి ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు. కావున ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిపుచ్చుకుని మనోధైర్యంతో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి ఆంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ యాదవ్,ఎన్ఆర్ఈజిఎస్ ఈసి ప్రదీప్,సీక్రెట్ సంస్థ సిబ్బంది మారుతి,రవి నాయక్,వీరశేఖర్,వీరాంజనేయులు,వెన్నెల వికలాంగుల మండల సమైక్య వైస్ ప్రెసిడెంట్ సుంకన్న, సెక్రటరీ వినోద్ బాబు,ట్రెజరీ గీతతో పాటు మరింతమంది వికలాంగ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసిపి కౌన్సిల్

:- బిజెపి అనుబంధ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన

**ఆదోని అర్బన్,డిసెంబరు 3,ప్రభాతవార్త**

పట్టణ అభివృద్ధిని వైసిపి కౌన్సిల్ సభ్యులు అడ్డుకుంటున్నారని బిజెపి అనుబంధ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ సమావేశాల్లో వివిధ అంశాలపై మాట్లాడుతూ సంబంధిత మంత్రులను కలిసి అవసరమైన నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంటే మున్సిపాలిటీ వైసిపి పార్టీ మెజార్టీ సభ్యులు ఉండడం చేత అజెండాలో పెట్టిన అంశాలపైన చర్చలు జరగకుండ వైస్ చైర్మన్లకు కుర్చీల కోసం గందరగోళం,ఆందోళన చేస్తూ ఒక పథకం ప్రకారం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దయచేసి ప్రజలు ఈ విషయాలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. కాదుకూడదు అజెండాలో అంశాలను చర్చ జరిపితీరాలని బిజెపి అనుబంధ సభ్యులు పట్టుబడితే అలాంటి వారి కుటుంబ సభ్యులపైన ఆధారాలు లేని ఆరోపణలు చేసి బిజెపి అనుబంధ సభ్యులను నోరుమూయించాలనే ప్రయత్నం మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే నియోజకవర్గంలో ఎక్కడ హంపీ భూములు లేవు,నరసింహులుకు ఏ ఒక్క రైతు అన్యాయం జరిగిందని అడుగకపోయినా తోటి మహిళా కౌన్సిలర్ అనే ఆలోచన కూడా లేకుండా నీ మొగుడు హంపీ భూములు అమ్ముకున్నాడని అందుకే నీవు పార్టీ మారావని నిండు కౌన్సిల్ సమావేశంలో నన్ను తీవ్రంగా అవమాన పరిచారని లలితమ్మ తన ఆవేదన వెలిబుచ్చారు. ఏమైనా త్వరలోనే హంపి భూములపైన సమగ్రమైన సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతామని లలితమ్మ చెప్పారు. పట్టణ ప్రజలు మాత్రం చాలా విజ్ఞత,ఆలోచన శక్తి కలిగిన వారు కాబట్టి వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి ఓటు వేసి వైఎస్సార్ పార్టీ కౌన్సిలర్లను పొరపాటున గెలిపిస్తే ఇప్పటిలాగానే ఆదోని అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథికి కౌన్సిల్ ద్వారా అడ్డుపడుతూ ఆదోని అభివృద్ధి జరుగకుండ అడ్డుపడతారన్నారు. కావున ప్రజలు అన్ని నిశితంగా గమనించాలని ఆమె కోరారు.

## పెండింగ్ గృహాలను త్వరత్వరగా పూర్తి చేయండి

:- చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్

**చిప్పగిరి,డిసెంబరు 3,ప్రభాతవార్త :** మండలంలో పెండింగ్‌లో ఉన్న గృహాలను త్వరత్వరగా పూర్తి చేయించండి అని చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన ఈఓఆర్‌డి బాలన్నతో కలిసి హౌసింగ్ ఏఈ భవ్య,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల వారిగా పెండింగ్‌లో ఉన్న గృహాలు ఎన్ని ఉన్నాయి ఎందుకు ఉన్నాయి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రతి ఇంటికి తిరిగి లబ్దిదారులకు అవగాహన కల్పించి వారు కట్టుకొనుటకు కృషి చేయాలననా న్నరు. విధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం రివ్యూ మీటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## 6న జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి

**ఆలూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ఈ నెల 6వ తేదీన ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను ఆసక్తి గల నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపల్ రమాదేవిలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి గల నిరుద్యోగ యువతీ,యువకులు శనివారం ఉదయం 10గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందని ఈ జాబ్‌మేళాలలో అమరరాజ గ్రూప్స్,నవభారత ఫర్టిలైజర్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పది,ఇంటర్,ఏదైనా డిగ్రీ చదివి 18-35సం॥లలోపు వయసు కలిగిన వారు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుండి రూ.15వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్,2ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 901003132ను సంప్రదించాలన్నారు.

## హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన రావూస్ విద్యార్థి

**నంద్యాల , 03 డిసెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం రావూస్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి షేక్ ఖాజా రెహ్మాన్ హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రొడ్డ సుంకయ్య తెలిపారు. సీఈసీ గ్రూప్ 2012-14 బ్యాచ్‌కు చెందిన రెహ్మాన్‌ను రావూస్ కళాశాల ఛైర్మెన్ ఏఎంవీ.అప్పారావు, డైరెక్టర్ ఎ.మోని చంద్ర సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఛైర్మెన్ అప్పారావు మాట్లాడుతూ రావూస్ కళాశాల విద్యార్థులు ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని నేడు రెహ్మాన్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన రెహ్మాన్ మాట్లాడుతూ రావూస్ కళాశాలలో సైన్స్ విద్యార్థులకే కాకుండా ఎంఈసీ, సీఈసీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చేవారని, కళాశాలలో అధ్యాపకులు ఇచ్చిన శిక్షణతోనే తాను ఈస్థాయికి చేరుకున్నానని ఈసందర్భంగా ఛైర్మెన్‌కు, డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రెహ్మాన్ తెలిపారు.

## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

-రబీ పంట నమోదు చేసుకోవాలని

**వెలుగోడు, డిసెంబరు 3, ప్రభాతవార్తః** రైతులు ఆకాల వర్షాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జమ్మీనగర్ తాండలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగుచేసిన పంటలను రైతులు ఖచ్చితంగా పంట నమోదు చేసుకొని భీమా ప్రిమియంను చెలి ంచి భీమాతో రక్షణ పొందాలన్నారు. అకాల వర్షాలు, తుఫాన్ ప్రభావం ఉండడం వల్ల రైతులు వరి కోతను వాయిదాను వేసుకోవాలని సూచించారు. ఏవరైనా వరికోత చేసుకున్న రైతులు సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. ఏఈఓ అంజిత్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి, రామకృష్ణ పాల్గొన్నారు.

## అసమర్థులకు స్ఫూర్తిదాయకం..!

:- డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతికుమార్

**దేవనకొండ,డిసెంబరు 3,ప్రభాతవార్త :** కొంతమంది దివ్యాంగుల జీవిత పోరాటం అన్నీ ఉన్న అసమర్థులకు స్ఫూర్తిదాయకం అని డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతికుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దేవనకొండ మండలం క్రాంతి దివ్యాంగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది మనిషి యొక్క శరీరానికి తప్ప మేధస్సుకు కాదని ఎవ్వరు కూడా అధైర్యపడకుండ ఆత్మస్థైర్యంతో ముందుకు నడిస్తే ఏదైనా సాధించవచ్చని ఎంతోమంది దివ్యాంగులు ఈ సమాజంలో నిరూపించారన్నారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నావంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మిగనూరులో కార్డన్‌సర్చ్

:-8 ద్విచక్రవాహనాలు స్వాధీనం :-అనుమానిత ఇళ్ళలో సోదాలు

**ఎమ్మిగనూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో పోలీసులు మంగళవారం కార్డన్‌సర్చ్ నిర్వహించారు.డిఎస్‌పి ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్డన్‌సర్చ్ చేశారు.ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పోలీసులు ఆరు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని శక్తినగర్,ఎన్‌టిఆర్ బిల్డింగ్ ్స,శాంతినగర్, శివన్ననగర్,వెంకటాపురం,లక్ష్మిపేటలో ఈ కార్డ న్‌సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ దాడుల్లో సరైన రికార్డులులేని 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కార్డన్‌సర్చ్ ఆపరేషన్‌నిరంతరం కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాసులు,రామాంజులు, మంజునాథ్,ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్‌ఐ చంద్ర

**హొలహర్వి, డిశంబర్03, ప్రభాతవార్త;** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హొలహర్వి ఎస్‌ఐ చంద్ర అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు అడిగిన ఓటీపీలను తెలియజేసి డబ్బులు కోల్పోయిన గూళ్యం గ్రామానికి చెందిన నాగమణి కుటుంబ సభ్యులను విచారించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు కాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు అడిగితే ఇవ్వొద్దని తెలిపారు. బ్యాంకు కాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వడం వల్ల సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు దోచుకుంటారన్నారు. మండలంలో చాలామంది సైబర్‌నేరాలకు గురయ్యారన్నారు. సైబర్ నేరాలపై కేసులు కూడా నమోదు చయడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైరబ్ నేరాల బారిన పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 5న మౌలాలి స్వామి సరిగెత్తు

**కొత్తపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్తః** మండలంలోని పాత మడుగుల గ్రామంలో ఈనెల 5వ తేదిన గురువారం గ్రామపెద్దలు గ్రామ ప్రజల సహకారంతో మౌలాలి స్వామి సరిగెత్తు నిర్వహిస్తున్నారు. మౌలాలి స్వామి సరిగెత్తును మండలంలోని ప్రజలు, భక్తులు పాల్గొని మౌలాలిస్వామి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు నాగలక్ష్మీరెడ్డి, డీలర్ వెంకటస్వామి, పులికంటి రమణయ్య, పల్లెం శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసులు మంగళవారం సరిగెత్తులో అగ్నిగుండం, పీర్ల ఊరేగింపు పీర్లను కాటికి సాగనంపే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మౌలాలి స్వామి సరిగెత్తుకు వచ్చే భక్తులకు గ్రామస్థుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా మౌలాలి స్వామి సరిగెత్తు సందర్భంగా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## రైతాంగానికి సాగునీటి అందించడమే కూటమీ ప్రభుత్వం లక్ష్యం

-ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల డిసెంబరు 3 ప్రభాతవార్త :** టీడీపీ ఆయకట్టు రైతాంగానికి పంటలు రైతులు చేతకి అందేవరకు సాగు నీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.మంగళవారం గాజులదిన్నె ప్రాజెక్టులోని నీటని గంగాపూజ చేసి ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీటిని ఎమ్మెల్యే బీవీ జయానాగేశ్వరరెడ్డి విడుదల చేశారు.కుడి కాలువకు 30 క్యూసెక్కులనీరు,ఎడమ కాలువకు 30 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది రబీ సీజన్‌లో ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేస్తున్నామని ప్రాజెక్టులో 2.2టీఎంసీల నీరు ఉన్నందుకు ప్రస్తుతం 13 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు.రైతులు వేరుశనగ,మొక్కజోన్న,సజ్జ,తదితర ఆరుతడి పంటలు సాగు చేసుకొవాలని కోరారు.పంటలు రైతుల చేతికి అందే వరకు సాగునీరు అందిస్తామన్నారు.జీడీపీ నీటిని ఆర్‌డీఎస్ ,గుండ్రేవుల ప్రాజెక్టు నీరు తోడైతే జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశామలం అవుతుందన్నారు.సీఎం అనుమతులు వచ్చిన వెంటనే ఆర్‌డీఎస్,గుండ్రేవుల పనులు చేపడతామన్నారు.గత వైసీపీ పాలనలో ముందుచూపులేకుండా అధికారులు,నాయకులు తీసుకున్న నిర్ణయాలవల్ల జీడీపీ సాగునీటి ప్రాజెక్టు కాస్తా తాగునీటి ప్రాజెక్టు గా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో జీడీపీ డీఈ విజయ్‌కుమార్,ఏఈ మహమ్మద్ ఆలీ, ఉగ్రనరసింహుడు, టీడీపీ నాయకులు గాజులదిన్నె మాజీ ఎంపీపీ హనుమంతు,నజీర్‌సాహెబ్, తిరుపతయ్యానాయుడు, నూరఅహ్మద్,భాతరం రహంతుల్లా,అడ్వకేట్స్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,శ్రీను, రమేష్‌ఆచారి,ప్రభకర్, ఆచారి, పెద్దయ్య,రంపూరం రఫి,డా.భాష,హరి,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల కృతజ్ఞత యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

**వెల్దుర్తి,డిసెంబర్3,ప్రభాతవార్త :** మాదిగల కృతజ్ఞత యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ పిలుపునిచ్చారు.స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం ఆవరణలో మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరేపోగు వెంకటేశ్వరరావు వర్గీ కరణపై సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఆగస్టు16 నుంచి హిందుపురం నుంచి ఇచ్చాపురం వరకు మాదిగల కృతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందన్నారు.ఈనెల10న విజయవాడలో నిర్వహించే ముగింపు సభకు మాదిగ ఎంపిలు,ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు టైలర్‌రాముడు,టైలర్ క్రిష్ణ,దానియేలు, మధు, బాలమద్దయ్య,చిన్నచిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు తాలుకలో ఉన్న మాలలకు రక్షణ కల్పించాలి..!

:- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది

**ఆలూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త :** ఆలూరు తాలుకలో ఉన్న మాలలకు రక్షణ కల్పించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు మాలమహానాడు కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది మాట్లాడుతూ గత నాలుగురోజుల క్రితం ముద్దనగేరి గ్రామంలో మాల కులానికి చెందిన మల్లికార్జున,నాగేంద్రమ్మలపై అదే గ్రామానికి చెందిన బోయ తిమ్మప్ప,ఆదెప్ప,మల్లయ్య,ఎర్రిస్వామి తదితరులు కలిసి వారి ఇంటిపైకి వచ్చి దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామంలో శనివారం కమ్మకులానికి చెందిన వారు మాల ఏరియాలోకి వెళ్లి దాడి చేసినా ఇంతవరకు ఎవ్వరూ కూడా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కావున తాలుకలో ఉండే దళితులకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. లేనియడల జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అంతకుముందు ముద్దనగేరి గ్రామానికి చెందిన బాధితులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హరి,రామాంజనేయులు, వణికేరి,చిన్నదుర్గప్ప,రాజు,మూకప్ప,చిన్న రామాంజనేయులు,మల్లికార్జున, ధనుంజయ,నాగేంద్ర, నాగరాజు,మల్లేష్,యాదగిరి,వెంకటేష్,మాలమహానాడు నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు పిండి పాలు పంపిణీ

**కొలిమిగుండ్ల, డిసెంబర్3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్ రామకృష్ణమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు గుడ్లు, పిండి, పాలు పంపిణీ చేశారు. వెల్ఫేర్ ఎస్.రమాదేవి ఈ కార్యక్రమంలో పిల్లల హైట్, వెయిట్ చూడడంతోపాటు బాలింతలు, గర్భవతులు, 6నెలల నుండి 3సంవత్సరాల పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలో 108 సిబ్బందితో ఉచిత వైద్యశిబిరం డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జ్యోత్స్న, ఏఎన్‌ఎం ధనలక్ష్మి, ఆశావర్కర్ గోవిందమ్మ, శివలక్ష్మి, మహిళా పోలీస్ విజయలక్ష్మి, శిరీషా, వీఆర్వో రవితేజ, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్లు మధు, గణేష్, సుధాకర్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు వేస్తే చర్యలు తప్పవు

:- ఏఓ వరప్రసాద్

**పెద్దకడుబూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త :** మిరప పంటలో గంజాయి మొక్కలు వేస్తే చర్యలు తప్పవని,గంజాయి సాగు చట్ట విరుద్ధమని,సాగు చేసిన రైతులు శిక్షార్హులు అవుతారని,గంజాయి మొక్కలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలు వేసిన రైతులు ఇన్సూరెన్స్ పథకం కోసం రైతు సేవ కేంద్రాల దగ్గర పంటల భీమా చేయించుకోవాలన్నారు. భీమా పథకం కింద అర్హత పొందడానికి శనగ పంటకు ఎకరాకు రూ.420,వరికి రూ.620లు,జొన్నకు రూ.297,వేరుశనగకు రూ.480లు,ఉల్లికి రూ.1350లు చొప్పున చెల్లిస్తే ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం వర్తిస్తుందన్నారు. అలాగే టమోటా ఎకరాకు రూ.1500లు చెల్లిస్తే వాతావరణ ఆధారిత భీమా కింద అర్హులవుతారని ఈ విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రుణాలు తీసుకునే రైతులకు బ్యాంకులే ప్రీమియంలు చెల్లిస్తాయన్నారు. వరి పంటకు మాత్రం డిసెంబరు 31లోపు ప్రీమియం చెల్లించాలని మిగతా అన్ని పంటలకు డిసెంబరు 15లోపు ప్రీమియం చెల్లించాలని ఆయన కోరారు. పంటల భీమాపై పూర్తి వివరాలకు ఆయా గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాల వద్దకు వెళ్లి వ్యవసాయ సిబ్బందిని సంపదించాలన్నారు. ఎంపిఈఓలు ఇందు,శ్వేత,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**ఆదోని,డిసెంబరు 3,ప్రభాతవార్త :** పట్టణంలో ప్రతిఒక్కరు పెట్రోల్‌బంకుల వద్ద,తమ వ్యాపార సముదాయాల వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ట్రాఫిక్ సిఐ గంటా సుబ్బారావు అన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు,డిఎస్పీ పర్యవేక్షణలో మంగళవారం పట్టణంలో ఉన్న పెట్రోల్ బంక్ యజమానుల దగ్గరికి వెళ్లి అక్కడ పెట్రోల్ బంకులు పరిశీలించి సిసికెమెరాలు పెట్టుకోవాలని నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకు నందు లోపల మరియు బయట 8మెగా ఫిక్సెల్,నైట్ విజన్ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు.

## మల్యాల వివోఏ ను తొలగిస్తే ఆంధోళనలు చేపడుతాం

**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్యాల గ్రామంలో 27 ఏళ్ళుగా నిజాయితిగా పనిచేస్తున్న బుక్ కీపర్‌గా శ్రీరాములుగౌడ్ ను తొలగిస్తే ఆంధోళన చేపడుతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుఎం.నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మల్యాల గ్రామస్తులు, మహిళలతో కలిసి పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద ధర్నా చేసి అకౌంటెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం లేనప్పటికి ఉచితంగా బుక్ కీపర్‌గా పనిచేస్తూ అందరి మన్ననలు పొందాడని అయితే ప్రభుత్వం రూ.8 వేలు జీతం పెంచడంతో తెలుగుదేశం ప్రభుత్వం వివోఏలను మరి కొన్ని గ్రామాలలో మధ్యాహ్న భోజనం , అంగన్వాడీ, ఆశ తదితర రంగాల్లో పనిచేస్తున్న చిన్నచిన్న ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు చేయడం విచారకరమన్నారు. టిడిపి గెలుపుకు చిన్నచిన్న ఉద్యోగులు అందరు పనిచేశారని తెలిపారు. మల్యాల వివోఏ పై రాజకీయ కక్షతో ఉద్దేశ్య పూర్వకంగా తొలగించడానికి దొంగ సంతకాలు పెట్టుకొని ఏపిఎం కు ఫిర్యాదు చేశారని దొంగ సంతకాలు చేయించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉస్మాన్‌బాష, ఎల్లనాయుడు, షేక్షావలి,సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని భవిత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పల్లె ప్రియాంక్ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా చిన్నారుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరయిన మండల విద్యాధికారి మాట్లాడుతు ప్రతి ఒక్క సిఢబ్ల్యూఎస్ఎన్ ఎలిజిబుల్ పిల్లవాడికి ఎస్కార్ట్ అలవెన్స్ ట్రాన్స్‌పోర్టు స్టైఫెండ్ పడుతుందని, మీరు మీ బ్యాంకుల ఖాతాలో చూచుకోవాలని ఆయన తెలిపారు. మంగళవారం భవిత పాఠశాలలో జరిగే ఫిజియోథెరఫీకి ప్రతి చైల్డ్ ను హాజరు పరచాలని తెలిపారు. ఆటలతో అలరించిన చిన్నారులను అభినంధించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎం.ఇ.ఓ, శ్రీనువాసులు, పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు వెంకటరమణయ్య, శంకర్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భరత్ భూషణ్,తిరుమలేష్,శ్రీమతి రాజేశ్వరి, ఐఆర్‌టి ఎ.రవిబాబు, విజయకుమారి, ఆయాలు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో ఘనంగా ప్రపంచదివ్యాంగుల దినోత్సవం

**పగిడ్యాల, డిశంబరు 3,ప్రభాతవార్త**

పగిడ్యాలలోని భవిత కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దివ్యాగుల దినోత్సవం డిశంబరు 3వతేదీన జరుపుకోవడంతోపాటు దివ్యాంగుల వారి తల్లిదండ్రుల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల పిల్లల కోసం ఇద్దరు టీచర్లను నియమించారన్నారు. భవిత కేంద్రంలో అలవెన్స్ ట్రాన్స్‌పోర్టు, ఎస్కార్టు అలవెన్స్ ఇంటివద్ద ఇద్దరు విద్యాభోదన కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఇద్దరు ఐఈఆర్‌టి ఇంటివద్దకు వచ్చి విద్యాబోదన చేస్తారన్నారు. భవితకేంద్రంలో సోమవారం నుండి శుక్రవారం వరకు విద్యాను బోధిస్తారన్నారు. ప్రతి సోమవారం ఫిజియోథెరిఫి నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్‌కిల్లర్, లూయిస్ బ్రైలి మొదలైన వారిగురించి మండల విద్యాశాఖాధికారి -2, మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టిలు పి.రామకృష్ణయ్య,అరుణకుమారి,దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవమా..!? ఎవరి కోసం ఎందుకు..?

: 19 సంవత్సరాలు నుండి వేదిస్తున్న అధికారులు

: స్పందనలో 15 సార్లు అర్జిలు

: పిజిఆర్‌యస్‌లో 4 పర్యాయాలు వినతి పత్రాలు

: నకిలీ పాసుబుక్కులున్న వారికే వత్తాసు





**నంద్యాల, డిశంబరు 3,ప్రబాతవార్తప్రతినిధి**

దివ్యాంగులకు అన్నింటిలో రిజర్వేషన్ వారిని మానవత్వంతో చేరదీయండి అనే పదం కేవలం రాసుకోవడానికి నోటితో పలుకడానికి అలాగే దివ్యాంగులకు అది చేస్తున్నాం ఇది చేస్తున్నాం అంటు.. ఏటా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాని ఘనంగా నిర్వహిస్తున్నారు. అచరణలలోకి వస్తే వారిని అటు సమాజములో పొడుగు8 చేతులున్న వారు అలాగే అదికారులు కూడా వేదిస్తున్నారు అని చెప్పారు. 19 సంవత్సరాల నుండి ఓ దివ్యాంగుడు తనప భూమిని తనకు ఇప్పంచాలని కలెక్టరు ,జిల్లా యస్‌పి అర్డిఓ, మండల రెవెన్యు అలాగే స్థానిక సిఐ, పోలీసులు స్టేషన్‌ల్ చట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనికరము మాత్రమే రాని వైనము చిన్నకంబలూరులో చోటు చేసుకుంటుంది. పూర్తి వివరాలోలకి వెళ్లి నంద్యాల జిల్లా రుద్రవరము మండలలోని చిన్న కంబలూరు గ్రామంలో దళిత సుదాకరు అనే దివ్యాంగునికి ప్రభుత్వం 2006లో సర్వేనెంబరు 272-2లో 3 ఎకరాలు భూమి పంపినీ చేసిందని దివ్యాంగుడు సుదాకరు చెప్పారు. అ భూమిని తాను సాగు చేసుకో వడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన భూకబ్జాదా రులు 2004లో నకిలీ పాస్ బుక్కులు తెచ్చుకున్నారని చెప్పారు. ఈ విషయంపై స్థానిక మండల రెవెన్యు కార్యాలయంలో పిర్యాదు చేయడము జరిగిందని అన్నారు. దీనితో వారుకోర్టును అశ్రయించారు. అయితే వారు తిరగి కోర్టుకు రాక పోవడముతో దానిన కోట్టి వేశారన్నారు.అయితే అ భూమిని తనకు అప్పగించాలని రెవెన్యు పోలీసులను వేడుకోవడము జరిగిందిన చెప్పారు. అళ్లగడ్డ డియస్‌పి, చివరకు నాటి ఉమ్మడి జిల్లా యస్‌పిలు నలుగురికి కూడా పిర్యాదుల చేయడము జరిగింది. అలాగే నంద్యాలో నాటి అర్డిఓ బాదవి లతకు పిర్యాదు చేయగా అమె రెవెన్యు అదికారులకు అదేశాలు జారీ చేసింది కాని అక్కడ స్పందన లేదు. దీనితో నంద్యాల జిల్లా అయిన పిదప 15 సార్లు స్పందన కార ్యక్రమలో అర్జి ఇచ్చారు అలాగే ఇపుడు జరుగుతున్న పిజిఅర్‌యస్ కార్యక్రమమంలో కూడా 4సార్లు అర్జి ఇచ్చాము కాని ఎలాంటి స్పందన రాలేదు. మరి దివ్యాంగులకు అన్నింటి ప్రాదాన్యత ఎక్కడుంది. జ ఎవరు తమను మానవత్వముతో అదరి స్తున్నారు. చివరకు చేసేదిలేక తన బార్య పిల్లలను పోషించుకోవడానికి చిన్న పాటి బండి పెట్టుకుని రొట్టెలు వేసుకుంటు ముగ్గురు పిల్లలు, తన తల్లిని పోషించుకుంటు న్నామని వాపోయారు. మరి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవము ఎవరి కోసం. ఎవరి మెప్పు పొందడానికి చేస్తున్నారో అర్థము కావడము లేదని సుదాకరు కుటుంబము బోరున విలపించారు.

# పోలవరం పూర్తి అయితే రాయలసీమకు లాభం : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

పోలవరం పూర్తి అయితే రాయలసీమ రైతాంగానికి లాభం చేకూరుతుందని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో మంగళవారం అంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి చేపట్టిన జూపాడుబంగ్లా మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి తెదేపాలో గుర్తింపు ఉంటుందన్నారు. వెంకటేశ్వర్లు యాదవ్‌కు డైరెక్టర్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పదవుల సంగతి ఎలా ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని, అందుకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శ్రమించాలన్నారు. పోలవరం పూర్తి అయితే వాటర్ డైవర్షన్ జరిగితే కృష్ణా నీటిని రాయలసీమకు ఉపయోగించుకోవచ్చన్నారు. రాయలసీమ ఎత్తిపోతలతో పాటు నందికొట్కూరు నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఈ మేరకు వీటిని సాధించుకునేందుకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కృషి చేయాలన్నారు. అధికారంలో ఉన్నాం కదా అంటే పనులు జరుగవని, భారీ ప్రాజెక్టులు సాధించుకోవాలంటే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రులతో నిత్యం వాటి గురించి చర్చిస్తూ అవి మంజూరు అయ్యే వరకు కష్ట పడాల్సి ఉందేనన్నారు. ఇక 98 జిఓ ప్రకారం అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు, బుడగజంగాల కుల ధ్రువీకరణ వంటి సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. పార్టీ సభ్యత్వం విషయంలో నాయకులు బాగా పని చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా వచ్చే పథకాలలో సభ్యత్వం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకునే వారికి రూ.5లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ పార్టీ కోసం పని చేసిన వెంకటేశ్వర్లు యాదవ్‌కు తెదేపా అధిష్ఠానం సముచిత స్థానాన్ని ఇచ్చి గుర్తించిందన్నారు. ఇకపై ముమ్ముందు మరింత కష్టపడి నందికొట్కూరు నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు యాదవ్‌ను నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. సీనియర్ తెదేపా నాయకుడు, మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను సొంత బిడ్డలాగా చూసి విద్యను బోదించండి

: మిట్నాలఏపి మాడల్ స్కూలుఅకస్మింగా తనికి చేసిన కలెక్టరు

: విద్యార్థులకు పాఠాలు బోదించిన కలెక్టరు



**నంద్యాల, డిశంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**

ప్రభుతక్వం పాఠశాలలకు వచ్చే పిల్లలను మీ సొంత బిడ్డలగా చూస్తు విద్యను బోదించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి మిట్నాల ఏపి మాడల్ స్కూలు ఉపాద్యాలయులను కోరారు.మంగళవారము నంద్యాల మిట్నాల ఏపి మాడల్ స్కూలను జిల్లా కలెక్టరు రాజకుమారి అకస్మికంగా తనికీ చేశారు.ఈసందర్భముగాపదవి తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తు భవిషతు _లో ఏ కోర్సు చేయాలనుకుంటున్నారు. అదర్శ స్కూల్లో ఎలాంటి విద్యాబోదరన అందిస్తున్నరు ప్రభుత్వం మెనూ ప్రకారముఅహార పదార్థలు ఇస్తున్నారా తదితర విషయాలను విద్యారు ంథలను అడిగి తెలుసుకున్నారుపాఠశాలలో టాయిలెట్లు బాగున్నాయా రన్నింగ్‌లో ఉన్నాయా? వాటర్ వస్తుందా?తదితర విషయాలనుఅడిగి తెలుసు కుంటూ పాఠశాల మొత్_ం పరిశీలించారు.గత సంవత్సరము పదవి తరగతి పరీక్షల ఉతీర్ణత శాతము విద్యార్థుల హాజరు సంబందిత రికార్డులను కలెక్టరు చెక్ చేశారు.అలాగే విద్యార్థులు ఉంటున్న తరగతి గదులను పరిశీలించారు.అనంతరమొ పాఠశాల్లో ఉన్న విద్యార్థుల గదులోకి వెళ్లి 10వతరగతి విద్యార్తులకు కాసేపు పాఠా లు బోదించి ఉప్యాద్యాయురాలుగా కలెక్టరు మారారు. అలాగే మిట్నాల్లో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ స్కూలు భవన నిర్మాణానికి త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.పాఠశాల్లో తరగతి గదులతోపాటు వంటశాల టాయా టెట్లు పరిసర ప్రాంతాలను కూడా పరిశుబ్రంగా ఉంచుకోవాలని సంబందిత ప్రిన్సుపాల ఉపాద్యాయులను కలెక్టరు అదేశించారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందేవిధంగా చూస్తాం

– ఎమ్మెల్యే బీవీ జయానాగేశ్వరరెడ్డి



**గోనెగండ్ల డిసెంబరు 3 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించే ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందే విధంగా చూస్తామని ఎమ్మెలే ్య బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని పలు వీదుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన ప్రసంగించారు.గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను గ్రామానికి జలజీవన్‌మిషన్ కింద రూ.27 లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంక్, పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా కోళాయిని అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కోత్తరేషన్ కార్డులు,ఫింఛన్‌లు,హౌసింగ్ ఇళ్లకు ఆన్‌లైన్ చేసుకోవడం జరుగుతుంది,కావున ఆర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్యంస్వామి,తహాశీల్దార్ కుమారస్వామి,ఎంపీడీవో మణిమంజరి, సీఐ గంగాధర్,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,పీఆర్‌ఏఈ శివశంకర్,ఏవో హేమలత,విద్యుత్ ఏఈ సుధాకర్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

– ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు



**ఆదోనిటౌన్, డిశంబర్03, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు తప్పనిసరిగా పెట్రోల్ బంకుల వద్ద 8-మెగా పిక్సెల్ నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని పెట్రోల్ బంకులను పరిశీలించారు. నిర్వాహకులకు సీసీ కెమెరాల పనితీరుపై అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరం జరిగితే నిందితులను పట్టుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్క పెట్రోల్ బంకు యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించండి..!

- ఏబిసి రైతులతో ఎమ్మెల్యే సమావేశం
- రైతుల అభివృద్ధే తమ ముఖ్య ధ్యేయం
- ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షి



**చిప్పగిరి,డిసెంబరు 3, ప్రభాతవార్త**

త్వరలో జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికలపై రైతులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు దృష్టి సారించాలని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికలపై అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఉన్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్నిచోట్ల వైసిపి అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి రంగానికి పెద్దపీత వేశారన్నారు. నియోజకవర్గంలో వేదావతి,నగరడోన ప్రాజెక్టు పనులు మొదలు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సాగునీటిపై దృష్టి సారించలేదన్నారు. వేదావతికి, తుంగభద్ర,నగరడోన రిజర్వాయర్ ప్రాజెక్టు లపై బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కోసం పనిచేస్తాం రైతు సమస్యలను పరిష్కారంచేస్తాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందరు కలిసిమెలసి ఐకమత్యంతో అందరిని గెలిపించుకోవాలని పిలుపుని చ్చారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి ప్రెసిడెంట్ కచ్చితంగా కైవసం చేసుకోవాలని,ఈ విషయంలో ఎవరు అజాగ్రత్తగా ఉండవద్దని రైతుల కోసం,రైతుల పంటలకు సాగునీరు అందించడం కోసం రాత్రింబగళ్లు పనిచేస్తున్నట్లు తెలిపారు. ముమ్మందు కూడా ఇదేవిధంగా పనిచేస్తామని రైతులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య,హాలహర్వి వైస్ ఎంపిపి నాగేష్,చిప్పగిరి మాజీ ఎంపిటిసి మల్లికార్జున, మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఏరూరు కోనంకి మోహన్,సీనియర్ నాయకులు ఏలూరు మహేష్, బెల్డోన ఓబులేష్,వైసిపి నాయకులు, కార్యకర్తలు, బి.వి.ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృమరణాలు జరగకూడదు

– జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 3, ప్రభాతవార్తః**

మాతృమరణాలు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మెడికల్ అఫీసర్‌లను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ నుండి సెప్టెంబర్ వరకు జరిగిన మాతృ మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అయా పిహెచ్‌సిల్లో మాతృమరణాలు ఎలా జరిగాయి అని సంబంధిత వైద్యధికారులు వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై మాతృమరణాలను నివారించుకోవడానికి ఇంతవరకు జరిగిన మరణాల కేస్‌లను స్టడి చేసి వాటి అధారంగా స్టాండర్డ్ ట్రీట్మెంట్ ఇచ్చేందుకు ఒక ఎస్‌ఓపి తయారు చేయాలని కలెక్టరు వైద్యాధికారులను అదేశించారు. గర్భిణీ స్త్రీలకు 8, 9 నెలల్లో ప్రతివారం పరీక్షలు నిర్వహించి వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. ఆదోని ఎంసిహెచ్‌లో అపరేషన్ థియేటర్ చాల చిన్నగా ఉందని రెనోవేట్ చేసేందుకు ఒక డిఓ లేఖను సిద్దం చేయాలని కలెక్టర్ డిసిహెచ్‌ఎస్‌ను అదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టరు చల్లా కళా ్యణి, డిఎంహెచ్‌ఓ డా.భాస్కర్, డిసిహెచ్‌ఎస్ డా.మాధవి, వైద్యసిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయంతో పాటు పశువుల పెంపకాన్ని చేపట్టాలి



**ప్యాపిలి డిసెంబరు3ప్రభాతవార్త:**

రైతులు వ్యవసాయంతో పాడి పశువుల పెంపకాన్ని చేపట్టాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలోని గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రంలో మంగళవారం పశువైద్యశాఖ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోర్రెల పెంపకం కేంద్రంలో నెలకోన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గొర్రెల పెంపకందారులకు శిక్షణ ఇచ్చి పెంపకంలో మెలుకువలను వివరించాలని సూచించారు. గొర్రెల పెంపకం ద్వార రైతులు అదనపు ఆదాయాన్ని పెంచుకోవచ్చని, గొర్రెల పెంపకం కోసం ప్రభుత్వం సబ్సిడి రుణాలను అందిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెల పెంపకాన్ని వృత్తిగా స్వీకరించి జీవనోపాధికి పోందే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టం చేశారు. డోన్ నియోజకవర్గంల గోర్రెల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. గోర్రెలకు వచ్చే వ్యాధులు, చికిత్స విధానంపై రైతులకు, గొర్రెల పెంపకందారులకు అవగాహన కల్పించడంతో పాటు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ డాక్టరు వెంకటరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టరు రామసుబ్బారెడ్డి, డాక్టరు శ్రీనివాసరెడ్డి, డాక్టరు ప్రశాంతి, డాక్టరు శ్రీనివాసులు, డాక్టరు జానకి, ఆనంద్, లక్ష్మీకాంత్, సిబ్బంది, టిడిపి నాయకులు ఖాజాపీర్, లక్ష్మీనారాయణ, పాలెం శంకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, గంగాధర్‌రెడ్డి, గురుపాటి జయరాముడు, గుండాల చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తనపై పీఈటిపై విచారణ..

- వందగల్లు గ్రామంలో డిప్యూటి డీఈవో, సిడిపివో, ఎంఈవోలు విచారణ..
- బాలికతో స్టేట్‌మెంట్ తీసుకుని జిల్లా అధికారులకు నివేదికను అందిస్తాం..



**వందగల్లు(కోసిగి), డిసెంబరు 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వందగల్లు గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు అదే పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనకు సంబంధించి మంగళవారం డివిజన్ స్థాయి అధికారులు విచారణ చేపట్టారు.. ఈ మేరకుజిల్లా ఉన న్నతాధికారుల ఆదేశాలతో ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, మహిళ, శిశు సంరక్షణ డివిజన్ అధికారిణి(సిడిపివో) నాగమణి, మండల విద్యాదికారిణి-2 శోభారాణిలు పాఠశాలలో పీఈటీ చెన్నయ్యపై విచారణ చేపట్టారు..ముందుగా బాలిక తల్లిదండ్రులతోవిచారణ చేసి, అనంతరం ఇంట్లో ఉన్న బాలికతో స్టేట్‌మెంట్‌ను తీసుకున్నారు..గత సంవత్సరం డిసెంబరు నెలలో జరిగిన ఈ సంఘటనకుసంబందించి ఇంకా ఏవైనా చెప్పాల్సినవి ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు..కాగా పీఈటీ చెన్నయ్య అదే పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో అప్పట్లో పాఠశాలలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి.. ఈ నేపథ్యంలో అసభ్యకరంగా ప్రవర్ధించిన పీఈటీని జిల్లాఅధికారులు వెంటనే సస్పెండ్ చేసారు..ఈ విషయంపై తమకు న్యాయం జరగాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు.. ఈ కేసుకోర్టులో ఉండగానే మరోసారి ఇలా విచారణకు అధికారులు రావడం పలు విమర్శలు వినిపిస్తున్నాయి..ఈ విచారణలో చేపట్టిన విషయాలనుఒక నివేదికను తయారు చేసి నేరుగా జిల్లా అధికారులకు సమర్పించడం జరుగుతుందని డిప్యూటి డీఈవో వెంకటరమణరెడ్డి తెలిపారు..ఏది ఏమైనా గురువు స్థానంలో ఉండే వ్యక్తి ఇలా అసభ్యకరంగా ప్రవర్ధించడంతో సమాజంలో విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు..ఈ విచారణలో పాఠశాల హెచ్‌ఎం గోవిందరాజులు, డివ్యూటీ డీఈవో ఏవో చంద్ర, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు..

# ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి అడవి బిడ్డలకు విద్య అందించండి

– ఎంపీ డా.బైరెడ్డి శబరి




**నంద్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల జిల్లా నల్లమల అరణ్యంలోని శ్రీశైలం, నందికోట్కూరు నియోజకవర్గాల్లో ఉన్న చెంచు గూడెంలలో గిరిజన చిన్నారులకు (అడవి బిడ్డలకు) ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి వారి చదువులను ప్రొత్సహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఆరంను ఎంపీ డా.బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర గిరిజనశాఖ మంత్రిని లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం, నందికోట్కూరు నియోజకవర్గాల్లో "ఏకలవ్య పాఠశాల"లను ఏర్పాటు చేయాలని ఆయనకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఏకలవ్య పాఠశాలను గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రవేశపెట్టారని గిరిజన బిడ్డల విద్య, జీవన నైపుణ్యాల అభివృద్ధిపై ఏకలవ్య పాఠశాలలు దృష్టిసారిస్తాయన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుద్దాం

– టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం,డిసెంబర్ 3,ప్రభాతవార్త:**

సమాజంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మనందరం అండగా నిలుద్దామని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రాలయంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి హక్కులు పొందేలా చేస్తామని తెలియజేశారు.అనంతరం విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్న ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు వరదరాజులు,ఎంపిటిసి మేకల వెంకటేష్,డిసి తిమ్మప్ప,మేకలనరసింహులు,రాఘన్న,ఎంఈఓ మొయినుద్దీన్,శివ,రాజు,హెచ్‌ఎం హంపయ్య,ఎస్ఐ పరమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త జనహారం.. జ్వాలా తోరణం..!

- కోసిగయ్య గుడిలో కార్తీక మాస ముగింపు ఉత్సవాలు..

**కోసిగి, డిసెంబరు 3, ప్రభాతవార్త**

సర్వ పాపాలను రూపుమాపే ఒక మహోన్నత మైనది జ్వాలా తోరణం..దీపజ్యోతి పరబ్రహ్మ అనే సందేశం యావత్ భక్తకోటికి నిండైన పుణ్య ఫలాలు అందించే మహా సంకల్పం..కార్తీక మాసంలో చేసే పూజలకు ఎంతో ప్రాధాన్యతతో పాటు, ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది..ఈ నెల రోజుల పాటు శివ ధ్యానం చేసిన ప్రతి ఒక్కరికి ఆ పరమేశ ్వరుడి కటాక్ష వీక్షణాలు నిండుగా ఉంటాయని పెద్దలు, పూజారులు తెలుపుతున్నారు.. కోసిగి ప్రజలకు ఆరాధ్య దైవమైన శ్రీ కోసిగయ్య దేవాలయంలో కార్తీక మాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు ఈ దేవాలయం ప్రాంగణంలో దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.. కార్తీక మాస నెల రోజుల నుండి కోసిగయ్య స్వామికి నిత్య పూజలు చేసి భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ మొక్కు బడులను చెల్లించేందుకు ఎమ్మిగనూరు, ఆదోని, రాయచూరు, సిరుగుప్ప ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి రాత్రి అంత జాగారణ చేసారు..ఈ సందర్భంగా స్వామి వారి ప్రతిమకు వెండి కవచం తొడిగించి, రుద్రాభిషేకం, మహాభిషేకం,





ఆకుపూజలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కోసిగయ్య భక్తుల కోలాహలం మధ్య ఈ పూజోత్సవం పూజరి దుర్గప్రసాద్, శ్రీరాములు స్వామి నిర్వహించారు..ముఖ్యంగా కోసిగి వాసులకు అత్యంత ప్రీతికరమైన కోసిగయ్యకు సంబందించి జరుగుతున్న ఈ కార్తీకమాస ముగింపు ఉత్సవాలను ప్రతి కుటుంబంలో ఆనంద భరితంగా పిల్లా పాపలతో కలసి ఉత్సవాలను చేసుకున్నారు.. పండుగను చేసుకుని బంధువులను, శ్రేయోభిలాషులను ఆహ్వానించి సంతోషాల మధ్య పరస్పరం ఈ పండుగను చేసుకోవడం విశేషం..